


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 19 మే 2025 పేజీలు 8



# గుల్జార్‌హౌజ్ ఘటన ప్రాంతాన్ని దర్శించిన డిప్యూటీ సీఎం భట్టి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గుల్జార్‌హౌజ్‌లోని కృష్ణ పెరల్స్‌వద్ద జరిగిన ప్రమాద ఘటనలో మరణించిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని,ఇలాంటి సంఘటనలు ఎంతో బాధకరమని, ఈ ఘటనలపై ప్రత్యేకంగా ధర్యాప్తు చేస్తున్నట్లు,మరణించిన 17 మంది మృతులకు ప్రభుత్వం తరపున 5లక్షల ఎక్స్‌గ్రేషియాను ,క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఉదయం చార్మినార్ గుల్జార్‌హౌజ్‌వద్దగల కృష్ణ పెరల్‌వద్ద జరిగిన ఘటన స్థలాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేకంగా రాష్ట్ర మంత్రులు పొన్న ప్రభాకర్,దామోదరం రాజనర్సింహా,బి.సి. కమీషన్ చైర్మన్ జి. నిరంజన్,ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ అలీ షబ్బీర్, రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్,హైదరాబాద్ మేయర్ జి. విజయలక్ష్మిలతోకల్సి సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘటన జరిగిన వెంటనే పోలీస్,ఫైర్,బల్దియా,రెవెన్యూ అధికార,సిబ్బంది యంత్రాంగం సంఘటన స్థలానికి చేరుకుని,సత్వరమే తగిన చర్యలు తీసుకోవడంతో,ఆస్తి,ప్రాణ నష్టం ఏక్కువగా జరుగకుండా చూడగలిగిందన్నారు. జరిగిన ఘటనపై ధర్యాప్తునకు ఆదేశించడం జరిగిందని,భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరుగకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

మిగతా 2లో

## మంచినీటి సరఫరాను ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : కొంపల్లి మున్సిపాలిటీ పరిధి జయ దర్శిని ఎంక్లేవ్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన మంచి నీటి సరఫరాను ఆదివారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా, వెలుస్తున్న కాలనీలలో మౌలిక వసతుల కలువనకు కృాఎషి చేస్తున్నామనిఅన్నారు. ఇందులో భాగంగా జయదర్శిని ఎంక్లెవ్ నందు నెలకొన్న నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించామన్నారు. రానున్న రోజుల్లో కూడా కాలనీలో మిగిలిపోయినా అన్నీ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి అభివృాఎద్ధి పరుస్తామన్నారు. 2023 సంవత్సరం జరిగిన ఎన్నికల ప్రచారాన్ని తాను మొదలుపెట్టింది ఇక్కడినుండేనని, మీ అందరూ నన్ను నిన్ను మనసుతో ఆశీర్వదించి మెజార్టీతో గెలిపించినందుకు కుత్బుల్లాపూర్ ప్రజానీకానికి ఎప్పుడూ రుణపడి ఉంటానన్నారు. అనంతరం వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ జయదర్శిని ఎంక్లేవ్ నందు మంచి నీటి కటకట సమస్య తీవ్రంగా ఉండేదని ఎమ్మెల్యే చొరవతో సమస్య పరిష్కారమైందని అన్నారు. మంచినీటి సమస్యను పరిష్కరింపచేసిన ఎమ్మెల్యేకి మా వెల్ఫేర్ అసోసియేషన్ తరవున కృా ఎతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ మున్సిపల్ ఛైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, నాయకులు చింతల దేవేందర్ యాదవ్, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొండల్ రావు, వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ చిన్నా రెడ్డి, కోశాధికారి కృాఎష్ణ కిషోర్ , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు..

## బీసీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- అన్ని పార్టీల కుమ్మక్కుతోనే 42 శాతం రిజర్వేషన్లు నిర్వీర్యం
- రిజర్వేషన్ల అమలుపై జీవో జారీ చేయాలి
- సమాచార శాఖ కమిషనర్లలో బీసీలు ఎక్కడ
- రాష్ట్ర మంత్రివర్గంలో బీసీ మంత్రుల సంఖ్యను పెంచాలి
- నామినేటెడ్ పోస్టుల్లో 20% కూడా బీసీలకు ఇవ్వలేదు
- పదవులపై చలో గవర్నర్ చేపడుతాం
- రూ 7వేల కోట్ల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి
- బీసీల హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు అమలు చేయకుండా ఎన్నికలకు పోవద్దని, సమాచార శాఖ కు ప్రకటించిన కమిషనర్ పోస్టుల్లో బీసీలు ఎక్కడ అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపీ ఆర్ కృష్ణయ్య కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆదివారం 14 బీసీ సంఘాల సమా వేశం సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్ అధ్యక్షతన బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్ కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలపై ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

మిగతా 2లో



# బీసీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**మొదటి పేజీ తరువాయి :**అన్ని రాజకీయ పార్టీలు ఏకమై 42 శాతం రిజర్వేషన్ల కు గండి కొట్టేలా ఎన్నికలకు పోతామనడం సిగ్గుచేటు అన్నారు. బీసీల రిజర్వేషన్ల అంశంలో బీఆర్ఎస్, బిజెపి, కమ్యూనిస్ట్, కాంగ్రెస్ పార్టీలు ఏకతాటిపైకి రావాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో రిజర్వేషన్ల బిల్లు పాస్ చేసి జీవో జారీ చేయకుండా కేంద్రంపై నింద మోపాలని చూడడం హాస్యాస్పదమన్నారు. సమాచార శాఖకు ప్రకటించిన ఆరు మంది కమీషనర్లలో బీసీ సభ్యులేరని ప్రశ్నించారు. ఇంకా మిగిలిన మూడు కమిషనర్ల పోస్టులను బీసీలకే కేటాయించకుంటే ప్రభుత్వం అంతు తేలుస్తామని అన్నారు. మరోపక్క రాహుల్ గాంధీ తెలంగాణ మోడల్ ను దేశమంతటా ప్రవేశపెట్టాలని చెబుతుంటే, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పోకడ మాత్రం బీసీలకు వ్యతిరేకంగా ఉండడం అమానుష ˇమన్నారు. బీసీలతో చెలగాటం ఆడొద్దు అని, కాంగ్రెస్ పార్టీలో ఉన్న సమర్థ బీసీ నాయకులకు పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వంలో నలుగురు బిసి మంత్రులు ఉండాలని హెచ్చరించారు. బీసీ విద్యార్థులకు రావాల్సిన రూ. 7వేల కోట్ల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. వీటి కారణంగా 14 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆరోపించారు. బీసీ హాస్టల్ లకు పక్కా భవనాలు లేక విద్యార్థులు ప్రమాద భరితమైన చదువులు కొనసాగిస్తున్నారని ఆరోపించారు. బీసీలది ఆకలి పోరాటం కాదని, ఆత్మ గౌరవ పోరాటమని వెల్లడిం చారు. రాజ్యాధికారంలో బీసీల పదవులకు గండి పడితే చలో గవర్నర్ నిర్వహిస్తామని ఆయన హెచ్చ రించారు. బీసీలను అణిచే ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అంతు చూస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బీసీ యువజన సంఘం అధ్యక్షుడు జిల్లేపల్లి అంజి, బీసీ విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పగిళ్ల సతీష్, మోడీ రాందేవ్ ,నిమ్మల వీరన్న ,నరేష్ గౌడ్, త ల్లూరి కౌశిక్, చంద్రశేఖర్ ,బాలయ్య, శివ ముది రాజ్ ,ప్రభాకర్, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# గుల్జార్‌హౌజ్ ఘటన ప్రాంతాన్ని దర్శించిన డిప్యూటి సీఎం భట్టి

**మొదటి పేజీ తరువాయి :** సంఘటన స్థలాన్ని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి, హైదరాబాద్ ఎం.పి. అసదుద్దీన్ ఓవైసీ,ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్,స్థానిక ఏమ్మెల్యే జుల్ఫీకర్ అలీ, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్,రాష్ట్ర డి.జి.పి.డా. జితేందర్,హైడ్రా కమీషనర్ రంగనాథ్, నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్,బల్దియా కమీషనర్ ఆర్.వి. కర్ణన్,ఫైర్ సేఫ్ట్ డి.జి. నాగిరెడ్డి,పౌత్ః జోన్ డి.సి.పి. స్నేహా మెహ్రా తదితరులు పాల్గొని,అనంతరం ఉస్మానియా ఆసుపత్రినికూడ సందర్శించి,క్షతగాత్రులను పరామర్శించారు. ఉస్మానియా ఆసుపత్రిని సందర్శించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహా..... గుల్జార్‌హౌజ్‌లోని కృష్ణ పెరల్‌వద్ద జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురిఅయిన క్షతగాత్రులను పరామర్శించి, క్షతగాత్రుల కుటుంబానికి తగిన ధైర్యాన్ని ఇచ్చి,ప్రభుత్వం తరపున ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందజేస్తామని తగిన హామీ ఇచ్చారు. రాష్ట్ర మంత్రి వెంట డి.ఎం.ఈ.,నరేందర్‌కుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్‌తోపాటు ఆర్.ఎం.ఓ.లు,వైద్య నిపుణులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### కుషాయిగూడ హోల్ సేల్ కూరగాయల మార్కెట్ ఆధ్వర్యంలో...

# ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బండారి రాజిరెడ్డికి ఘన నివాళులు



కాప్రా, మేజర్ న్యూస్: ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బండారి రాజిరెడ్డి సంతాప సభ ఆదివారం కుషాయిగూడ హోల్ సేల్ కూరగాయల మార్కెట్ ఆధ్వర్యంలో జరిగింది. సంతాప సభకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు సాయిబాబా యాదవ్, దేవేందర్ గౌడ్, అశోక్ గౌడ్, బాబుగౌడ్, అవినాష్ గౌడ్, సత్యనారాయణ, తిలక్, బబ్లు, వెంకటేష్, రఘుగౌడ్, సారా కృష్ణ, భీమ్ రాజ్, అశోక్ చారి ,గణేష్ ముదిరాజ్, వరదర రాజ్, అంజి , రహీమ్ మరియు హమాలీ సంఘం సోదరులు హజరై బండారి రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాలల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడు తూ...దివంగత రాజిరెడ్డి అకుంఠిత కృషి వల్లనే ఈ రోజు ఈ మార్కెట్ ఇక్కడ ఉందని , ఆరోజు వారు మా అందరి కోసం స్థలం కేటాయించారని తెలిపారు. ఇలాంటి ఎన్నో సేవలు చేసిన రాజి రెడ్డికి దేవుడు స్వర్గ ప్రాప్తిరస్తు కల్పించాలని కోరారు. వారికి సంతాప సూచకంగా నేడు హోల్ సేల్ కూరగాయల మార్కెట్ బంద్ పాటిస్తున్నామని తెలిపారు.

# మారుతి నగర్, జమ్మిగడ్డ - కొత్త కమిటీ ప్రమాణ స్వీకారం



కాప్రా, మేజర్ న్యూస్ :కాప్రా డివిజన్ పరిధిలోని మారుతి నగర్, జమ్మిగడ్డ కాలనీలో కొత్తగా ఎన్నికైన అసోసియేషన్ కమిటీ ఆదివారం సాయంత్రం కాలనీలోని సాయిబాబా గుడిలో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ప్రజల ఓట్లతో ఎన్నికైన ఈ కమిటీ 2025%-%2027 వరకు పని చేయనుంది.

కొత్తగా ఎన్నికైన అసోసియేషన్ కమిటీ ఇదే..!

గౌరవ అధ్యక్షులుగా రాధాకృష్ణ,రవి, నరసింహారెడ్డి, మల్లేష్ గౌడ్, హరిబాబు, సలహాదారులుగా ఆంజనేయులు,భాస్కరరావు, లక్ష్మీదేవి, బోడయ్య, అధ్యక్షుడుగా చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఖాసీంవలి, శిరీష రెడ్డి,మచ్చ ఏకనాథ్, జనరల్ సెక్రటరీగా సుధాకర్, జాయింట్ సెక్రటరీగా దేవేంద ర్ రెడ్డి, ఆర్గనైజేషన్ సెక్రటరీగా శాన్, ట్రెజరర్ గా వెంకటేశ్వర రాజు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా సుభాన్, కృష్ణారెడ్డి, శ్రీకాంత్, లక్ష్మీనారాయణ, బాలకృష్ణ, సందీప్, నాయబ్ రసూల్, నరేందర్ రెడ్డి, పీరయ్య ప్రమాణ స్వీకారం చేశారు.

కాలనీ అభివృద్ధికి సమిష్టిగా పని చేస్తాం

ఈ సందర్భంగా అధ్యక్షుడు చంద్రారెడ్డి, జనరల్ సెక్రటరీ సుధాకర్, ఆర్గనైజేషన్ సెక్రటరీ శాన్ మాట్లాడుతూ...

"కాలనీ అభివృద్ధి కోసం సమిష్టిగా పని చేస్తామన్నారు. పారదర్శకంగా కమిటీని నడుపుతాం. శుభ్రత, భద్రత, రోడ్లు, డ్రైనేజీ, వెలుగులపై ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రజల అభిప్రాయాలతో ముందుకెళ్తాం" అని చెప్పారు.

కాలనీ అభివృద్ధి అనేది అందరి కల. సభ్యుల సహకారంతో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు. మన కాలనీలో మనమే మార్పుకు నాంది పలకాలి. మంచి మార్పు కోసం ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం. ఇది కేవలం కమిటీ బాధ్యత మాత్రమే కాదు, మన అందరి కలసి నడవాల్సిన ప్రయాణం. ప్రణాళికాబద్ధంగా ఫండ్స్ సేకరించాలి, సభ్యుల సంఖ్య పెంచాలి. కాలనీ అభివృద్ధికి ఇది మరింత మేలు చేస్తుందన్నారు. మన కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దుకుందామన్నారు.

## చర్లపల్లిలో ఐఓసీ వద్ద అగ్ని ప్రమాదం...



కాప్రా, మేజర్ న్యూస్:చర్లపల్లి లోని ఐఓసీ పెట్రోలియం వద్ద ఖాళీ పెట్రోల్ ట్యాంకర్ వెళ్తుండగా అనుకోకుండా మంటలు రావడంతో పక్కన ఆపుకోవడంతో పక్కన ఉన్న ఫుల్ ట్యాంక్ పెట్రోల్ ,మరో గ్యాస్ ట్యాంకర్లకు మంటలు వ్యాపించాయి. దీంతో వెంటనే ఫైర్ సిబ్బంది సాయంతో మంటలను ఆర్పారు. అయితే ఎలాంటి ప్రమాదం జరగ లేదు

# వేడుక




సిరివెన్నెల జయంతి వేడుకలో స్వరాకిన్నె త్రినాధ్ రావుతో సంస్థ నిర్వాహకులు గాయకులు. ఈ వేడుక గానసభలో జరిగింది.
**:ముషీరాబాద్ మేజర్ న్యూస్**

### గౌలిదొడ్డిలో 'జిస్మత్ జైలు మండి' 15వ బ్రాంచ్ గ్రాండ్ లాంచ్

**ముఖ్య అతిథులుగా హీరో శివాజీ, హీరోయిన్ అనన్య నాగళ్ల సందడి**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఫుడ్ బిజినెస్ లో రోజురోజుకూ దూసుకుపోతున్న 'జిస్మత్ జైలు మండి' తాజాగా తన 15వ బ్రాంచ్ ను ప్రారంభించింది. హైదరాబాద్లోని బిజీ ఏరియా అయిన గౌలిదొడ్డిలో జయభేరీ అపార్ట్మెంట్స్ కు ఎదురుగా మంచి సౌకర్యవంతమైన బిల్డింగ్ లో 'జిస్మత్ జైలు మండి' కొత్త బ్రాంచ్ శనివారం సాయంత్రం స్టార్ట్ అయింది. హీరో శివాజీ, హీరోయిన్ అనన్య నాగళ్ల ముఖ్య అతిథులుగా హాజరై 'జిస్మత్ జైలు మండి' 15వ బ్రాంచ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిగ్ బాస్ ఫేం భోలే, 'జిస్మత్ జైలు మండి' ఓనర్ గౌతమి చౌదరి, పలువురు అతిథులు పాల్గొన్నారు. 'జిస్మత్ జైలు మండి' 15వ బ్రాంచ్ ప్రారంభం సందర్భంగా హీరో శివాజీ మాట్లాడుతూ జిస్మత్ జైలు మండి' కన్సెప్ట్ ఓరియెంటెడ్ ఫుడ్ చైన్. సహజంగా నేన ఒక ప్లేస్ కు వెళ్తున్నామంటే అన్నీ చెక్ చేసకుని వస్తా. అందుకే వీళ్ల గురించి కూడా అన్నీ చెక్ చేసుకుని వచ్చా. వీళ్ల ఫుడ్ చాలా బాగుంటుంది. అందుకే ఇన్ని బ్రాంచ్ లు నడపగలుగుతున్నారు. అమ్మాయిలు పబ్ లు, క్లబ్ లకు వెళ్లే ఈ కాలంలో గౌతమి లాంటి వాళ్లు వ్యాపార రంగంలోకి వచ్చి రాణిస్తున్నారంటే చాలా ఆనందంగా ఉంది. 50 బ్రాంచులు పెట్టాలనేది ఆమె టార్గెట్. ఆ టార్గెట్ ను త్వరగా రీచ్ అవ్వాలని కోరుకుంటూ నా బెస్ట్ విషెస్ చెబుతున్నా." అని అన్నారు. హీరోయిన్ అనన్య నాగళ్ల మాట్లాడుతూ.."గౌలిదొడ్డిలోని 'జిస్మత్ జైలు మండి' ఓపెనింగ్ కు రావడం నాకు చాలా సంతోషంగా ఉంది. జైలు కాన్సెప్ట్ అనేది చాలా కొత్తగా ఉంది. ఫుడ్ టేస్ట్, క్వాలిటీ కూడా చాలా బాగున్నాయి. అందుకే ఇన్ని బ్రాంచెస్ నడపగలుగుతున్నారు. మంచి ఫుడ్ తినాలనుకునే వాళ్లంతా ఫ్రెండ్స్, ఫ్యామిలీతో 'జిస్మత్ జైలు మండి'కి వచ్చేయండి" అని చెప్పారు. 'జిస్మత్ జైలు మండి' ఓనర్ గౌతమి చౌదరి మాట్లాడుతూ.."శివాజీగారికి, అనన్య గారికి థ్యాంక్యూ సోమచ్. మా పార్టనర్ గౌతమ్ కు కంగ్రాట్స్. ఇది 15వ బ్రాంచ్.. ఈ జర్నీ అంత ఈజీగా కాలేదు. మాకు ఎలాంటి రెస్టారెంట్ కావాలో అలా డిజైన్ చేసుకున్నాము. మనకేం కావాలో ఆ గ్యాప్ ను ఫిల్ చేయాలని ఒక బిజినెస్ మ్యాన్ కొటేషన్ ను చదివి ఇలా ప్లాన్ చేశాం. రెస్టారెంట్స్ కు వెళ్తుంటే నాకు ఏమనిపించిందంటే.. మనకు కావాల్సిన క్వాలిటీ మిడిల్ క్లాస్ ఫ్యామిలీకి అందుబాటు ధరలో లేదనిపించింది. మేము ఆయిల్స్ రీయూజ్ చేయము. ఫుడ్ కలర్స్ యాడ్ చేయము. స్టాక్ ఏరోజూ ఉండదు. హైదరాబాద్లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు జరిగినప్పుడు మా రెస్టారెంట్స్ లోనూ ప్రతిసారీ జరుగుతుంటాయి. ఇవన్నీ ఆలోచించి జాగ్రత్తగా, క్వాలిటీతో మేము బిజినెస్ చేస్తున్నాం. మాకున్న దేవుళ్లు మా కస్టమర్లే. ఇదే క్వాలిటీని ఎల్లప్పటికీ మెయిన్ టెన్ చేస్తాం." అని తెలిపారు.

# సొంత అత్తను ఇంటినుంచి గెంటివేసిన కోడలు....
# నిలువ నీడకోసం అల్లాడుతున్న అత్త జేరిపోతుల యాదమ్మ

- తన అత్తగారి ఇంటిలోనే ఓ గదిని కేటాయించి తనకు తగిన న్యాయం చేకూర్చండి
- మానవత్వాన్ని మంటగలుపుతున్న తన కోడలినుంచి తనకు తగిన ఆశ్రయం కలిగించి ఆదుకోండి
- గత మూడేళ్ళుగా సొంత గూటికోసం తనను మానసికంగా వేధిస్తున్న కోడలికి తగిన హితోపదేశం కలిగించండి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః గతంలో ఇళ్ళల్లో కోడ ళ్ళమీద అత్తల పెద్దరికం అధికంగా ఉండేది. నేడుమాత్రం అందుకు భిన్నంగా కొనసాగుతుంది. సాక్షాత్తూ అత్తకు సంబంధించిన ఇంటినుంచే అత్తను ఇంటినుంచి గెంటివేసింది. దీంతో గత మూడేళ్ళుగా ఆ అత్త నిలువ నీడకోసం అటు కోర్టుచుట్టూ-ఇటు పోలీస్ స్టేషన్,ఆర్డీవో కార్యాలయంచుట్టూ ప్రదక్షిణలు చేసినప్పటికి ఆ వృద్ధ వితంతు మహిళకు తగిన న్యాయం లభించడంలేదు. తన కోడలి మానసిక వేధింపులు,బెదిరింపులనుంచి తనకు విముక్తి కలిగించి, తన ఇంటిలోనే తగిన నిలువ నీడను కల్పించేందుకు మానవతాధృక్పదంతో స్పందించి తనకు తగిన న్యాయం చేకూర్చాలంటూ మొరపెట్టుకుంది. చివరికి బాధితురాలు యాదమ్మ ఆదివారం ప్రత్యేకంగా విజయనగర్‌కాలనీలోని జన్మభూమి మహిళా మండలి అధ్యక్షురాలు సి.ఆర్.స్వరూపారాణిని ఆశ్రయించి,తమ గోడును మొళ్ళదీసుకుంది. వృద్ధ వితంతు మహిళకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....నారాయణగూడ విక్రమ్‌నగర్ రెడ్డి కాలేజీ వెనుకగల ప్రాంతానికి చెందిన జేరిపోతుల యాదమ్మ (62) భర్త స్వర్గీయ చంద్రకుమారస్వామి ఎస్.బి.ఐ. బ్యాంకు ఉద్యోగి. యాదమ్మకు ఓ కొడుకు,ముగ్గురు కూతుళ్ళు ఉండెవారు. రిటైర్ అయిన తర్వాత 2017లో యాదమ్మ భర్త చనిపోయిన అదే సంవత్సరంలో కొడుకు రఘురామ్‌కూడ మృతి చెందాడు. భర్త నెలసరి పించన్ అప్పట్లో రూ.25వేలు వచ్చేది. అయితే,కూతుళ్ళ పెళ్ళిలకోసం పించన్‌నుంచి రుణం తీసుకోవడంతో, ఆ పించన్ కాస్త రూ.10వేలవరకు చేరిందని, తీసుకున్న అప్పు తీరిపోవడంతో,తిరిగి నెలసరి తన భర్త పించన్ రూ.25వేలు వస్తున్నాయని బాధితురాలు యాదమ్మ "మేజర్‌న్యూస్"కు,మహిళా మండలి నాయకురాలికి విన్నవించింది. 2020లో తన కోడలు తన ఇంటికి ఇద్దరు ఆడపిల్లలను తీసుకువచ్చి,తనకు మాయమాటలుచెప్పి,ఇంట్లో ప్రవేశించిందని,కేవలం కొన్ని నెలలకే తనమీద పెత్తనం చెలాయించడమేగాక, ఈ ఇల్లు తన బిడ్డలదని,ఈ ఇంట్లో ఉండేందుకు వీలులేదంటూ, దౌర్జన్యానికి దిగడమేగాక,తనకు సంబంధించిన ఇంటి సామాగ్రినిసైతం రోడ్డుమీద పడేసి తనను ఇంటినుంచి గెంటివేసిందని బాధితురాలు యాదమ్మ తమ గోడును వెళ్ళదీసుకుంటుంది. తనకు పించన్ వస్తుందనే దురాశతో తన కోడలు శాలినీ తనకు ఇంటిలోనే నిలువ నీడలేకుండా చేస్తుందని,తాను తలదాచుకోడానికి ఓ గదిని కేటాయించాలంటూ బస్తీ కుల పెద్దలకు,సఖి సెంటర్,కోర్టులకు,సీనియర్ సిటిజన్‌కింద ఆర్డీవోకు మొరపెట్టుకున్నప్పటికి,నేటికి తనకు తన ఇంటిలోనే నిలువ నీడలేకపోవడంతో గత మూడేళ్ళుగా తన బిడ్డలవద్ద బ్రతుకు జీవనాన్ని కొనసాగిస్తున్నానని బాధితురాలు యాదమ్మ తమ ఆవేదనను వ్యక్తంచేశారు. గతంలో తన అత్త,మామలకు సంబంధించిన 45 గజాల రేకుల షెడ్డులాంటి ఇంటిని,తన భర్త,తానుకల్సి జి+2 అంతస్తుల భవనాన్ని నిర్మించినట్లు బాధితురాలు యాదమ్మ తెలిపారు. తన కొడుకు వివాహం జరిగిన కొన్ని నెలలకే తన కోడలు తల్లిగారింట్లోనే ఉండేదని,అప్పట్లో తాను 10 నెలలపాటు రూ.10వేల చొప్పున డబ్బులను పంపించడం జరిగిందని బాధితురాలు యాదమ్మ తెలిపారు. అప్పట్లో తన అత్త అనుకోకుండా తన భర్తకు,తనకు తెలియకుండానే,ఇంటిని తన కొడుకు పేరిట రాసి ఇవ్వగా, తన కోడలుమాత్రం చాకచక్యంగా తన కొడుకుకు మాయ మాటలుచెప్పి,ఏకంగా మనుమరాళ్ల పేరిట ఇంటిని రాసుకుందని ఆమె వాపోయారు. తనకు జరిగిన అన్యాయం గురించి, తాను ఆర్డీవో కార్యాలయం,నారాయణగూడ పోలీస్ స్టేషన్,ఈస్ట్‌జోన్ డి.సి.పి.లను ఆశ్రయించడం జరిగింది. ఆర్డీవో కార్యాలయంనుంచి తనకు అనుకూలంగా స్పందన రావడంతోపాటు ఈస్ట్ జోన్ డి.సి.పి. డా. బాలస్వామికూడ స్పందించి,నారాయణగూడ పోలీసులకు ప్రత్యేకంగా తనకు తగిన న్యాయం చేయవల్సిందిగా తగిన ఆదేశాలు ఇచ్చినప్పటికి, ఆమెకు తగిన న్యాయం లభించలేదు. నారాయణగూడ పోలీసులుమాత్రం ఇది సివిల్ విషయమని, ఈ కేసులో తామేమి చేయలేమంటూ చేతులు ఏత్తేశారు. అయితే బాధితురాలుమాత్రం తన కోడలు వ్యవహారిస్తున్న తీరుపై అటు సిటీ సివిల్ కోర్టులో, ఇటు నాంపల్లి క్రిమినల్ కోర్టులో కేసు వేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఏట్టకేలకు తన కోడలు తనకు మంచి గదిని కేటాయించకుండ తనకు పనికిరాని స్టోర్ రూమ్‌ను కేటాయిస్తానని,ఏక్కువ మాట్లాడితే, ఈ గదినికూడ కేటాయించనని, ఏవరికి చెప్పుకుంటావో చెప్పుకో, తాను కోర్టులో చూసుకుంటానంటూ తనను బెదిరిస్తుందని బాధితురాలు కన్నీటి పర్యంతం అయ్యారు. వాస్తవానికి తనకు మంచి గదిని కేటాయిస్తానని అత్త,కొడళ్లమద్య మధ్యవర్తిత్వం ఒప్పందంకూడ రాసుకున్నామని, తన కోడలుమాత్రం రాసుకున్న ఒప్పందాన్నికూడ కాలరాసిందని ఆమె జన్మభూమి మహిళా మండలి అధ్యక్షురాలు సి.ఆర్. స్వరూపారాణివద్ద తన గోడును వెళ్ళదీసుకుని,కన్నీటిపర్యంతం అయ్యారు. అందుకు ఆమె స్పందించి, మీ కోడలి వ్యవహారం కేసు కోర్టులో ఉన్నందున,కొంత ఓపిక పట్టాలని,తప్పకుండా నీకు తగిన న్యాయం జరుగుతుందని,ఏమాత్రం నిరాశకు గురికావద్దంటూ బాధితురాలికి తగిన ధైర్యాన్ని నూరిపోశారు.

## తన పట్ల మానవత్వంతో స్పందించి -తనకు తగిన న్యాయం చేయండి-బాధితురాలు యాదమ్మ



తాను పలు ధీర్ఘకాలిక వ్యాధులతో బాధపడు తున్నానని,ప్రతి రోజు మందులు వేసుకుని బ్రతుకు జీవనాన్ని కొనసాగిస్తున్నానని,తాను ఇంటిని కాజేయడానికి గదిని అడుగడంలేదని, తాను బ్రతికినంతకాలం తనకు కనీసం నిలువ నీడనైనా కేటాయిస్తే ఎంతో పుణ్యం కలుగుతుందని,తన మరణాంతరం ఇంటిని తన కోడలే పూర్తిగా వినియోగించుకోవచ్చునంటూ తాను మనఃస్సాక్షిగా తన కోడలికి విన్నవించినప్పటికి, తన కోడలుమాత్రం తనపట్ల ఏమాత్రం మానవత్వాన్ని చూపడంలేదని,తన మీద ఏందుకంత కోపమని,తనకు తన బిడ్డలతోపాటు తన మనుమరాళ్ళమీదకూడ ఎంతో ప్రేమ ఉందని, తన కోడుకుకు పుట్టిన ఆడ పిల్లలంటే తనకు ఎంతో ప్రేమ ఉండడంవల్లనే, తాను తన అత్త,మామలకు సంబంధించిన ఇంటిలోని ఓ గదిలోనే ఉంటూ బ్రతుకుతానని, తాను చనిపోయిన తర్వాత ఇట్టి ఇంటిపైన తన బిడ్డలకు ఏలాంటి సంబంధం లేదని,సర్వ హక్కులు, తన కోడలికి,మనుమరాళ్ళకే ఉంటుందని బాధితురాలు బాహాటంగా తన మనోవేదనాన్ని వెళ్ళదీసుకుంటుంది. బాధితురాలు జె. యాదమ్మ తనకు జరుగుతున్న అన్యాయం గురించి రాష్ట్ర మానవ హక్కుల కమీషన్‌ను ఆశ్రయిస్తున్నట్లు ఆమె తెలిపారు.

# తెలంగాణ విద్యుత్ కందుకూరు డివిజన్ నూతన బాడి ఎన్నిక

జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 18): విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా విద్యుత్ కార్మికుల శ్రమ ఎంతో కీలకమని తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ ఎస్ సి, ఎస్ టి అసోసియేషన్ సభ్యులు అన్నారు. ఈ మేరకు తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ ఎస్ సి, ఎస్ టి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జయపాల్ నాయక్, సెక్రటరీ యాదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రమౌళి సమక్షంలో కందుకూరు డివిజన్ విద్యుత్ నూతన భాడిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కందుకూరు డివిజన్ ప్రెసిడెంట్ గా విస్లావత్ తావు నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా రామవత్ దన్ సింగ్ నాయక్, జనరల్ సెక్రటరీగా కేసరి, అడిషనల్ సెక్రటరీ యాదయ్య, వైస్ ప్రెసిడెంట్ సురేష్, జైన్ సెక్రటరీ కిషన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాములు, ఫైనాన్షియల్ సెక్రెటరీ మహేందర్ ని విద్యుత్ ఎస్ సి, ఎస్ టి అసోసియేషన్ సభ్యులు ఎన్నుకున్నారు.

# శ్రీ లింగస్వామి... శ్రీ బీరప్ప కళ్యాణానికి కేఎల్ఆర్‌కు ఆహ్వానం

- కే.ఎల్.ఆర్‌కు యాదవ సంఘాలు, స్థానిక కాంగ్రెస్ నాయకులతోపాటు కలిసి ఆహ్వాన పత్రిక అందజేత




బాలాపూర్ మేజర్ న్యూస్(మే 18): నాదర్గుల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే శ్రీ లింగమయ్య బోనాలు శ్రీ లింగాస్వామి బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవానికి అతిథిగా కే ఎల్ ఆర్ ను ఆహ్వానించిన సంఘం సభ్యులతో కాంగ్రెస్ నాయకులు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామ సమీపంలోనున్న శ్రీశ్రీ లింగస్వామి కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా రావాలని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి యాదవ సంఘాలు స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆహ్వానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవుల కులదైవం శ్రీలింగస్వామి.. బీరప్ప స్వాముల కళ్యాణానికి ఆహ్వానం అందటం సంతోషమన్నారు. వేలాదిమంది వచ్చే లింగస్వామి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని స్థానిక అధికారులు, పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. వీలైతే ప్రభుత్వ ప్రతినిధిగా కాంగ్రెస్ నాయకులను లింగమయ్య గుట్టకు తీసుకొస్తానని లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ కాంగ్రెస్ నాయకులు కురుమ యాదవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మృతురాలుకి పలువురు నేతల నివాళులు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మే18)ఆమనగల్లు పట్టణ మాజీ వార్డు సభ్యులు వసుపుల సాయిలు మాతృమూర్తి మైసమ్మ ఆదివారం ఉదయం మృతి చెందింది. మృతదేహాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వసుపుల జంగయ్య, మాజీ ఎంపీటీసీ గుర్రం కేశవులు,మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంగ్లీ రాములు, పలువురు నాయకులు సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు మైసమ్మ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. నివాళులర్పించిన వారిలో నాయకులు ఖాదర్ ఖాద్రి, చంద్రయ్య, తదితరులు ఉన్నారు

# వివాహ వేడుకకు హాజరైన గోలి శ్రీనివాస్ రెడ్డి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మే 18) : ఆమనగల్ పట్టణానికి చెందిన భిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఈర్లపల్లి రవికుమార్, సోదరుడు ప్రవీణ్ వివాహంఆదివారం పట్టణంలోని వెంకట నరసింహ గార్డెన్లో ఘనంగా నిర్వహించారు ఇ వివాహానికి రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి హాజరై నూతనవధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట గుమ్మకొండ రాజు , సుభాష్, అమర్నాథ్, శేఖర్, శివ, లక్ష్మణ్, ఖలీమ్, శివ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

సోమవారం
19 మే 2025

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత జిల్లా నుంచి బిసి ఉద్యమం ప్రారంభం

- 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయాలి
- రాష్ట్ర వ్యాప్తంగా రిలే నిరహార దీక్షలు చేపడతాము
- కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలు బిసిలను మోసం చేశాయి
- బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత జిల్లా నుంచి బిసి ఉద్యమం ప్రారంభమయింది. ఏడున్నర దశాబ్దాల నుంచి కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస పార్టీలు బిసిలను అన్ని రంగాలోల చిన్న చూపు చూస్తు మోసం చేశాయని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం కొల్లపూర్ నియోకవర్గ కేంద్రంలో 42 శాతం బిసి రిజర్వేషన్ల సాధన సమితి జెఎసి నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రిలే నిరహార దీక్షలో రిటైర్డ్ డిఈఓ ప్రొఫెసర్ శివార్యక విజయ్‌కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పెబ్బేటి మల్లికార్జున్, పచ్చిపాల సుబ్బయ్య, బిసి కుల సంఘాల నాయకులతో కలిసి డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ రిలే నిరహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 42 శాతం బిసి రిజర్వేషన్లను అమలు పరిచే వరకు రాష్ట్రంలో ఉన్న ప్రతి నియోజకవర్గం కేంద్రంలో రిలే నిరహర దీక్షలు చేపడతామన్నారు. కొల్లాపూర్ లో రిలే నిరహార దీక్షకు బిసి లు స్వచ్ఛందంగా వేలాది మంది తరలి వచ్చి నిరహార దీక్షలో పాల్గొన్నారని తెలిపారు.. గ్రామ గ్రామాన బిసి కులాలను ఏకం చేసి రాష్ట్ర వ్యాప్తంగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే వరకు ఉద్యమిస్తామన్నారు. చలో కొల్లాపూర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన బిసి కుల సంఘాల నాయకులకు, బిసి ప్రజలకు ఈ సందర్భంగా డాక్టర్ దాసరి అజయ్ కుమార్‌యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల్ ఆర్మీ వ్యవస్థాపక అధ్యక్షుడు శివ శంకర్ యాదవ్, డాక్టర్ పగడాల శ్రీనివాసులు, సదానంద్‌గౌడ్, బిసి జన చైతన్య వేదిక రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు బోయిని మహేష్ యాదవ్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, రాజేందర్, మేకల సాయిలుయాదవ్, వాకటి ఆంజనేయులు, గాలి యాదవ్, పెబ్బేటి కృష్ణయ్య, 42 శాతం బిసి రిజర్వేషన్ల సాధన సమితి జెఎసి నాయకులు, బిసి కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో మరో గౌరవ డాక్టరేట్ అందుకున్న కవి,పాత్రికేయుడు డాక్టర్ మోటూరి నారాయణరావు



చందానగర్,మేజర్ న్యూస్ : దేశ రాజధాని న్యూఢిల్లీ కళామంచ్ ఆడిటోరియంలో పాత్రికేయుడు , కవి,రచయిత డాక్టర్ మోటూరి నారాయణరావు గౌరవ డాక్టరేట్ ను అందుకున్నారు. డాక్టర్ చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ దోమన చిన్నారావు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జాతీయ అవార్డులు 2025, గౌరవ డాక్టరేట్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా సాహితీ, సామాజిక సేవలు అందిస్తున్న మోటూరి నారాయణ రావు కు గౌరవ డాక్టరేట్ ను సెంట్రల్ జిఎస్టి చీఫ్ కమిషనర్ ఎస్ కే రహ్మాన్ (ఐ.ఆర్.ఎస్) ,నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ చైర్మన్, ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి లక్ష్మీనారాయణ, విశాఖపట్నం మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ న్యూఢిల్లీ డి నాగేశ్వరరావు, సుప్రీంకోర్టు న్యాయవాది ,డాక్టర్ వి. శ్రీనివాసరావు ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ దోమన చిన్నారావు చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ స్వీకారోత్సవం జరిగింది. తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శిగా, శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షుడిగా, సర్వజన సాహితీ సామాజిక సేవా సంస్థ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సాహిత్య సేవలందించటంతో పాటు ఎస్ వీ ఫౌండేషన్ చైర్మన్ గా డాక్టర్ మోటూరి నారాయణరావు సమాజంలో పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా పటాన్ చెరు నియోజకవర్గంలో దాదావు ఎనిమిది రాష్ట్రాల నుంచి సహస్ర కవులను ఒకచోట సమావేశపరచి తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స సాధించటంతో పాటు వందమంది కవులతో వంద అంశాలతో వెలువరించిన శత కవన కృాఎతులు, మరో 58 సంకలనాలను ప్రచురించిన డాక్టర్ మోటూరి నారాయణరావు సాహిత్య సేవలకు, అదే విధంగా సామాజిక సేవలకు గాను సన్ రైజ్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ ను అందించారు. ఈ సందర్భంగా సెంట్రల్ జిఎస్టి చీఫ్ కమిషనర్ ఎస్ కే రహ్మాన్ (ఐ.ఆర్.ఎస్) , నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ చైర్మన్, ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి లక్ష్మీనారాయణ, విశాఖపట్నం మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ న్యూఢిల్లీ డి నాగేశ్వరరావు, సుప్రీంకోర్టు న్యాయవాది ,డాక్టర్ వి. శ్రీనివాసరావు ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ దోమన చిన్నారావు మాట్లాడుతూ.. సామాజిక, సాహిత్య సేవలను జాతీయంగా పేద ప్రజలకు అందిస్తున్న సాహితీ వేత్తలు, సామాజిక వేత్తలను గుర్తించి మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలనే ఉద్దేశంతోనూ, వారందరూ ప్రపంచ ఖ్యాతి పొందాలని , ప్రతీఒక్కరూ గుర్తించాలని అలాంటి మంచి ఉద్దేశం ఉన్నవారికి సమాజంలో మంచి గుర్తింవు ఇవ్వాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల నుండి వచ్చిన వారికి ప్రధానం చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో వివిధ యూనివర్సిటీ నుండి 30 మందికి గౌరవ డాక్టరేట్లు 20 మందికి జాతీయ అవార్డులను ముఖ్య అతిథులు చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగిందన్నారు . ఈ సందర్భంగా గౌరవ డాక్టరేట్ పొందిన డాక్టర్ మోటూరి నారాయణరావు మాట్లాడుతూ.. సమాజ హితమే సాహిత్య అభిమతం కావాలనే ఉద్దేశంతో తెలుగు వెలుగు సాహిత్య వేదిక ద్వారా జాతీయ స్థాయిలో ఎందరో ఔత్సాహిక రచయితలను ప్రోత్సహించటం జరుగుతుందన్నారు. తానా సమన్వయకర్త చిగురుమళ్ల శ్రీనివాస్ నేతృాఎత్వంలో తెలుగు భాషాభివృాఎద్ధి కోసం, మన సంస్కృాఎతి సంప్రదాయాలను పరిరక్షణ కోసం జరుగుతున్న అమ్మ,నాన్న, గురువు శతకార్చన కార్యక్రమం, వందే విశ్వ మాతరం పేరుతో వంద దేశాల తెలుగు సాహిత్య యాత్రలో భాగంగా భారత దేశ ప్రతినిధిగా పనిచేస్తుండటం, అదే విధంగా ఒక వైపు సాహిత్య సమావేశాలు, మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్న డాక్టర్ మోటూరి నారాయణరావు కు మరో డాక్టరేట్ వరించటంపై పలువురు నాయకులు, సాహితీ వేత్తలు, పాత్రికేయ మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యావేత్త ‘పగడం’ను పరామర్శించిన డా.మంతెన!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ః కవిడా.మంతెనదామోదరాచారి (అంతర్జాతీ యకవిగా కీర్తి) గోపాల్‌నగర్‌లో నివాసం ఉన్న తన మిత్రుడు ప్రముఖ విద్యావేత్త పగడం శంకర్‌ను కలిసి ఆరోగ్యంగూర్చి పరమార్శించారు. ఇటీవల నీ రీప్లేస్‌మెంట్ చేయించుకున్నారు పగడం శంకర్.ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు డా.అరుణ్ ఆరోరా వైద్యుడు పగడం కుమారుడు. తన కుమారుని వద్దే ఈ వైద్యం చేయించుకోవడం విశేషం.తన బోధనతో ఎందరో వైద్యులను, ఇంజనీర్లను, దేశానికి ఉపయోగపడే ప్రతిభావంతులను తయారు చేసిన గొప్ప విద్యావేత్త పగడం అని డా.మంతెన పేర్కొన్నారు.మిత్రుని కుమారుడు డా.అరుణ్ ఆరోరా మంచి వైద్యప్రతిభతో మరింతగా దేశవ్యాప్తంగా ప్రతిష్టను పెంచుకోవాలని,కీర్తిని పొందాలని డా.మంతెన దామోదరాచారి ఆకాంక్షించారు!

## తోడు కోసం ‘ఆత్మీయ నేస్తం!’




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : డబ్బులు ఉండి , బ్యాంక్ బాలెన్స్ ఉన్నవారు, రిటైర్‌మెంట్ అయిన ప్రభుత్వ ఉద్యోగులు,డబ్బుసంపాదిస్తున్న ప్రైవేట్ ఉద్యోగులు, ఫారిన్‌లో తమ పిల్లలు ఉన్న వారు-వంటరి స్త్రీ,పురుషులు తోడు కోసం ఒకటవుతున్నారు. ఎలాంటి బాదరాబంధీలేకుండా, అన్ని బాధ్యతలు తీరాక తమ జీవితంలో మరో అధ్యాయానికి తెరతీసేందుకు ముందుకు వస్తున్నారు.తమ పిల్లలే తమను జీవితాన్ని కొత్తగా అనుభవించేందుకు ప్రోత్సహిస్తున్నారని తోడుకోసం వస్తున్న స్త్రీపురుషులు చెప్పడం విశేషం! వీరికోసం వివాహ పరిచయవేదిక త్యాగరాయగానసభలో ‘ఆత్మీయ నేస్తం’ -సంస్థ నిర్వహించింది. ఈ వేదికకు మంచి స్పందన వస్తుందని నిర్వాహకులు తెలిపారు. 5 విడతగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.

## శ్రీగురుకృప పాటల విభావరి..!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : శ్రీగురు కృప మ్యూజికల్ ఈవెంట్స్ సినీగానలహరి త్యాగరాయగానసభలో జరిగింది.ఎంఎల్‌ఎస్‌రావు సంస్థఅ.ద్యక్షులు/ యం.గోపాల కృష్ణ ఉపాధ్యక్షులు/గాయకులు కావడంవిశేషం. శశిరేఖ,సు. దాకర్,కృష్ణప్రసాద్, అనురాధ,మధుసూదన్,శ్రీవాణి, ఆర్.గోపీకృష్ణ,లక్ష్మణ్‌కు మార్,రా మకృష్ణ, మల్లాది ఉష-సినీగీతాలను ఆలపించారు.రిషి మ్యూజికల్ ఈవెంట్స్ ‘సిరివెన్నెల’జయంతి!ః రిషి మ్యూజికల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో సిరివెన్నెల సీతారామశాస్త్రి జయంతి వేడుకలు నిర్వహించారు.21వ కార్యక్రమంగా ఈ సంస్థ నిర్వహిస్తుంది ఈవేడుకను.వంశీరామరాజు, డా.సీహెచ్ త్రినాథరావు,చంటి(ఆస్ట్రాలజర్) అతిథులుగా హాజరయ్యారు.యోగిత అక్కిరాజు ఈ వేడుకలను నిర్వహించారు. ప్రేక్ష స్టూడియోస్ వ్యవస్థాపకులు కాశిజొన్నవిత్తులను ఈ సందర్భంగా ఆత్మీయంగా సత్కరించారు.

## పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి జగదీశ్వర్ గౌడ్



మాదాపూర్,మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని పేదల ప్రయోజనం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలువురు అనారోగ్యం కారణంగా చికిత్స నిమిత్తం శేరిలింగపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కార్యాలయాన్ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించి బాధితులకి మంజూరు అయిన రూరూ.2,25,000 లక్షల విలువ చెక్కులను నియోజకవర్గ నాయకులతో కలిసి బాధితుడికి ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తుందని వివిధ వ్యాధులతో బాధపడుతున్న పేదలకు వైద్య సహాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయం కింద ఆర్థిక సహాయం అందిస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో పేదల ప్రయోజనం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు ముకన్న,వెంకన్న,కిరణ్,ప్రసాద్,విఘ్నేష్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు

రహస్య మిత్రుల స్నేహం తోనే దళిత రిజర్వేషన్ల అంశం కోర్టుకు

# చెన్నయ్య వెనుక మందకృష్ణ హస్తం



## ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా. పిడమర్తి రవి ఆరోపణ

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణకు వ్యతిరేకంగా హైకోర్టులో చెన్నయ్య వేసిన కేసు వెనక మందకృష్ణ మాదిగ హస్తం ఉంది అని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పిడమర్తి రవి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు తొమ్మిది శాతం రిజర్వేషన్ తో వర్గీకరణ అమలు చేస్తున్న తరుణంలో , ఐదు శాతం కూడా లేని మాల సామాజిక వర్గానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఐదు శాతం రిజర్వేషన్ ను అమలు చేస్తుందన్నారు. కానీ మాదిగల రిజర్వేషన్ను ఓర్వలేని మాల మహానాడు అధ్యక్షులు చెన్నయ్య ఎస్సీ వర్గీకరణ అమలుపై తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో కేసు వేయడం వెనక కృష్ణ మాదిగ హస్తం ఉంది అని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా చెన్నయ్య , మందకృష్ణ మాదిగ లు రహస్య మిత్రులని గత మూడు దశాబ్దాల కాలంలో చాలా సందర్భాల్లో నిరూపితమైందని వెల్లడించారు. మందకృష్ణ మాదిగ డబ్బులు ఇచ్చి చెన్నయ్య ను వర్గీకరణకు వ్యతిరేక ఉద్యమం చేయించేవారని అన్నారు. ఇప్పుడు కూడా హైకోర్టులో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పిటిషన్ దాఖలు చేయడం వెనక మందకృష్ణ మాదిగ హస్తం ఉందని పిడమర్తి రవి చెప్పారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేందుకు రేవంత్ రెడ్డి వెంట ఉన్న మాదిగలను ఓర్వలేని కృష్ణ మాదిగ ఈ పని చేశారని వెల్లడించారు. భవిష్యత్తు తెలంగాణలో బిజెపి బలోపేతం కోసం, వర్గీకరణ సమస్య పరిష్కరించకుండ ఉంటే దానితో పబ్బం గడపడమే కృష్ణ మాదిగ లక్ష్యం అని పిడమర్తి రవి అన్నారు. ఆయన ఎన్ని కుట్రలు చేసిన వాటిని తిప్పికొడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసి తీరుతారని అన్నారు. తెలంగాణలో నిర్వహిస్తున్న సరస్వతి పుష్కరాలలో వివేక్ వెంకటస్వామికి వారి కుమారునికి ఆహ్వానం అందరి కారణంగా మాల మహానాడు అధ్యక్షులు చెన్నయ్య ఇది మనువాద అహంకారం అని మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. మరి అలాంటప్పుడు తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ అడ్డుకోవడం కూడా మనువాదం మే అవుతుందని అన్నారు. మనువాదాన్ని పెంచిపోషించేది ఎవరో ప్రజలే చెబుతారని అన్నారు. జూన్ ఒకటవ తేదీ నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో పాల్గొన్న నాయకులకు సన్మాన కార్యక్రమం ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమం హైదరాబాద్ నుంచి ప్రారంభమవుతుందని పిడమర్తి రవి గారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ మీసాల మల్లేష్, బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, సంచార జాతుల రాష్ట్ర అధ్యక్షులు నిమ్మల వీరన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి, మాదిగ విద్యార్థి జేఏసీ ఓయూ అధ్యక్షులు జోగు గణేష్, మాదిగ జేఏసీ నాయకులు పిడమర్తి రాంబాబు, శేఖర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సేవలు మరువ లేనివి : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




కాప్రా, మేజర్ న్యూస్: ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి చేసిన సేవలు మరువ లేనివని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం కాప్రా డివిజన్ పరిధిలోని మల్లారెడ్డి గార్డెన్ లో ఏర్పాటు చేసిన దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సంతాప సభలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని,రాజిరెడ్డి చిత్రపటాని కి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...తన సోదరుడు దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని సూచించారు. ఆయన చూపిన మార్గంలో ముందుకు నడవాలన్నారు. తను కూడా తన సోదరుని బాటలో నడుస్తూ ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, మాజి మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాజిరెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## హెచ్‌బి కాలనీలో... కెఎస్ఎన్ అయ్యంగార్ భవన్ హోటల్ ప్రారంభం

### శుచి, శుభ్రతే వ్యాపారానికి మనుగడ : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

కాప్రా, మేజర్ న్యూస్: నాణ్యత,శుచి, శుభ్రతే హోటల్ వ్యాపారానికి మనుగడ అని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం హెచ్ బి కాలనీ కృష్ణానగర్ లో కె ఎస్ ఎన్ అయ్యంగార్ భవన్ హోటల్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...హోటల్ రంగంలో ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉన్నాయన్నారు. శుచి, శుభ్రత పాటిస్తూ రుచికరమైన భోజనాన్ని అందజేస్తే హోటల్ వ్యాపారం వృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా హోటల్ నిర్వాహకులు కె ఎస్ నారాయణ, ఎన్ కృష్ణ కుమార్, కే గోవింద్ నారాయన్, సుకన్య మాట్లాడుతూ... తమ హోటల్ ద్వారా కార్పొరేట్ స్థాయిలో 20వేల మందికి శాకాహార భోజనాలను క్యాటరింగ్ చేయగలమ న్నారు. హైదరాబాద్ నగరంలో 2011లో తమ హోటల్ ప్రారంభమైనట్లు చెప్పారు. కృష్ణానగర్‌లో కొత్తగా ప్రారంభించినట్లు తెలిపారు. నగర వ్యాప్తంగా మరిన్ని శాఖలను త్వరలో




తెరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జయంత్, సంతోష్, వర్మ, కృష్ణానగర్ కాలనీ అధ్యక్షుడు మల్లారెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రథోత్సవం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :శ్రీ వెంకటేశ్వర స్వామి చిక్కడపల్లి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.శ్రీవారి శృంగార రథోత్సవం ఆదివారం కనులపండువగా జరిగింది.

# ప్రమాదం అంచున ఎండిన చెట్టు..



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పూర్తిగా ఎండిన చెట్టు వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున జిహెచ్ఎంసి అధికారులు వెంటనే స్పందించి తొలగించాలిని బిజెపి సీనియర్ నాయకులు, ఎస్సీ హాస్టల్స్ కన్వీనర్ మల్లేష్ తెలిపారు. ఆదివారం ఆయన హిమాయత్ నగర్ డివిజన్లోని హైదర్గూడా, డీమార్ట్ కు ఎదురుగా ట్రాన్స్ఫారం కి అతి సమీపంలో ఉన్న చెట్టును పరిశీలించారు. చెట్టు ఇప్పటికే ఒరిగి, కరెంటు స్తంభం సపోర్ట్ తో నిలిచి ఉన్నట్లు తెలిపారు. జరగబోయే ప్రమాదాన్ని నివారించేందుకు అధికారులు వెంటనే స్పందించాలని అన్నారు. ఈ ప్రాంతంలో ఒకపక్క ఓల్డ్ ఎమ్మెల్యే కోటర్స్, ఎదురుగా డీమార్ట్, మరోపక్క ఫెర్నాండెజ్ ప్రైవేట్ ఆసుపత్రి ఉన్నందున నిరంతరం రద్దీగా ఉంటుందన్నారు. అధికారులు కండ్లు తెరవని పక్షంలో వాహనాలు, పాదాచారులు, రోగులు వంటి ఎవరికైనా ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. వెంటనే జిహెచ్ఎంసి అధికారులు మేల్కొని ప్రమాదం జరగకముందే ఎండిన చెట్టును తొలగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### బిజెపి సీనియర్ నాయకులు మల్లేష్



ప్రమాదకర స్థితిలో చెట్టు ఎండిపోయి ఉన్న ఎవరికి కనిపించకపోవడం శోచనీయం. ప్రైవేటు వ్యాపారుల దుకాణాల ముందు ఉన్న చెట్లను తక్షణమే తొలగించే అధికారులు ఇటువంటి ప్రజా ప్రయోజన పనులను ఎందుకు చేయరు. ఇటువంటి చెట్లు డివిజన్లో చాలా ఉన్నాయి, వాటన్నిటిని గుర్తించి వెంటనే తొలగించాలి. కొన్ని మార్లు పరిస్థితి తీవ్రతను అధికారులకు తెలిపిన స్పందించడం లేదు. అధికారులు స్వప్రయోజనాలను వదిలి ప్రజల కోసం పనిచేయాలి. ఈ చెట్లను వెంటనే తొలగించకుంటే తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల కోసం తామే తొలగిస్తాం . వీలుకాని పక్షంలో ప్రజల భద్రత కోసం సంబంధిత కార్యాలయం ముందు ధర్నా చేపడతాం.

## ఉస్మానియా ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన టి.డి.పి. నేతలు నాగు నాగేష్–కె.డి.డినేష్–జోగిందర్‌సింగ్‌లు



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ఃపాతబస్తీ గుల్జార్‌హౌజ్‌లోని కృష్ణ పెరల్‌వద్ద జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో 17 మంది మృతి చెందడం ఎంతో బాధకరమని,టి.డి.పి.హైదరాబాద్ పార్లమెంట్ కో–ఆర్డినేటర్ నాగు నగేష్, కె.డి. దినేష్,జోగిందర్‌సింగ్‌లు అన్నారు. ఆదివారం ఉస్మానియా ఆసుపత్రిలో మృతుల బంధువులను,క్షతగాత్రులను వారు పరామర్శించి,తమ సంతాపాన్ని వ్యక్తంచేశారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ పేషీ పి.ఏ. కులకర్ణిని కల్సి,క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వారు కోరారు.

# చేనేత వస్త్రాలను ఆదరిద్దాం - చేనేత కళను, కళాకారులను కాపాడుకుందాం

- వనస్థలిపురం కమ్యూనిటీ గ్రౌండ్‌లో ఆకట్టుకుంటున్న ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ ఎక్స్ పో
- నాణ్యమైన వస్త్రాలు - ఆకట్టుకునే వస్తువులు ఉత్పత్తి ధరలకే అందుబాటులో
- ఎగ్జిబిషన్ చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః సంప్రదాయాలను ప్రతిబింబించే చేనేత వస్త్రాలను ప్రతి ఒక్కరు ధరించాలని, తద్వారా చేనేత కళను, కళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు ఆకాంక్షించారు. అందానికి, హుందాతనానికి, మన్నికకు మారు పేరైన చేనేత వస్త్రాలకు ఎప్పటికి ఆదరణ తగ్గదని, అందులో భాగంగానే వనస్థలిపురం గణేష్ టెంపుల్ - రైతు బజార్ రహదారిలోని వనస్థలిపురం కమ్యూనిటీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళాకు వస్తున్న ఆదరణ నే నిదర్శనమని వారు పేర్కొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో పేరు గాంచిన కార్మికులు తాము స్వయంగా తయారు చేసిన నాణ్యమైన చేనేత వస్త్రాలు, జ్యువెల్లరీ వస్తువులను ఎక్స్‌పోలో వినియోగదారులకు అందుబాటులో ఉంచామని, వినియోగదారుల నుంచి విశేష స్పందన లభిస్తుందని వారు తెలిపారు. ఎగ్జిబిషన్‌లో వస్త్ర ప్రియుల అభిరుచులకు అనుగుణంగా మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనరీ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాండ్‌బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల కాటన్ శారీస్, లేడీస్ ఫ్యాన్సీటాప్స్, డిజైనరీ బ్లౌజెస్, లక్నో చికెన్, బెనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్ గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు వినియోగదారులకు ఉత్పత్తి ధరలకే అందుబాటులో ఉన్నాయని కాలనీల వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ అధ్యక్షుడు అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు తెలిపారు.

# ఘనంగా రెడ్డిశెట్టి మహేష్ జన్మదిన వేడుకలు


## శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రెడ్డిశెట్టి మహేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బోయిన్‌పల్లిలోని బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు చామకూర మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి ఇంటి వద్ద జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి శాలువలు కప్పి సన్మానించారు. అనంతరం భువనగిరి రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద నిర్వహించిన వేడుకకు బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి చామకూర మహేందర్ రెడ్డి, మాజీ డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, జిల్లా నాయకులు డాక్టర్ ఆలూరి రాజశేఖర్, అధ్యక్షులు భాషవోని కొండల్ ముదిరాజ్, మాజీ కార్పోరేటర్లు విచ్చేసి ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి గ జమాలతో ఘనంగా సత్కరించారు. నాయకులు బండకింది ప్రసాద్‌గౌడ్, ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి, సంగారెడ్డి మనోధర్‌రెడ్డి, పల్లపు రవి, చందర్‌రావు, కోట శ్రీనాథ్, సింగన్న బాలరాజ్, సహదేవ్, మేకల భార్గవరాం, ఎకె మురిగేష్, మన్నెం శేఖర్‌బాబు, బోయిన్‌పల్లి నర్సింహ, శ్రీమాన్, దర్మయ్య, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకలో సాంస్కృతిక శోభ!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః శిఖరం ఆర్ట్స్ సంస్థ వ్యవస్థాపకులు పులిగొల్ల కృష్ణ-రాజేశ్వరి దంపతులు కుమార్తె మౌనిక-నితేశ్ జంట వివాహం కొత్తపేట వైష్ణోవిలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు నగరంలో పలు సాంస్కృతిక సంస్థల నిర్వాహకులు, కళాకారులు, గాయనీ గాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎంకేరాము దంపతులు(రసమయి), కాపర్తి ప్రకాశ్ (శిల్పా ఆర్ట్స్)రఘుశ్రీ(మానస), పాలపర్తిసంధ్యారాణి (ఆకాంక్ష),ఏ. సురేందర్-పుష్పలత(కళానిలయం), లంకా లక్ష్మీనారా యణ(యువకళావాహిని), రాంచంద్రరావు(మానస సంస్థ , ఆధ్యాత్మిక కవి),కొత్త శ్రీనివాస్-కృష్ణవేణి దంపతులు (సమాజసేవకులు), గాయకుడు రవిమన్యు, గాయని పావని, మోహన్‌క్రిష్ణ యాంకర్, ఎంవీ.సుబ్రహ్మణ్యం(కామెడీ క్లబ్,వ విశాఖ),పి. అంజని(సమాజసేవకులు),యంలవర్తి ధనలక్ష్మి(శంకరం వేదిక), 'యేభూషి ట్రస్టు' నిర్వాహకులుతో పాటు రిపోర్టర్స్-సతీశ్, షరీఫ్‌టీకేచారి, కరుణాకర్,టి. గౌరీశంకర్(తెలుగు విశ్వవిద్యాలయం)-తదితరులు పాల్గొనడం విశేషం!

# ఎఫ్‌టీఏ నృత్యోత్సవం




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ఫ్యూచర్ టీచర్ అకాడమీ ఫౌండర్/డైరెక్టర్ డా.రేవతీ ప్రసాద్‌చే గిన్నీస్ వరల్డ్ రికార్డు కోసం నృత్యవేడుక జరిగింది.డీసీపీ రాందాస్ తేజావత్,స్వస్థ్ -కల్చరల్ డైరెక్టర్ మీనాక్షి శ్రీనివాస్, సంధ్యాచెల్లీ,వేణుశ్రావణ్ యాంకర్ అతిథులుగా పాల్గొన్నారు. సమీక్షా,రియా,శ్రేష్ట, బృంద, ఆర్యా, శరణ్య, ఇవాన్షిక, అక్షర,అక్షత,ఆరాధ్య రికార్డు నృత్యోత్సవంలో పాల్గొని తమ ప్రతిభ చాటారు.

# ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డి పట్టా పొందిన కంపె శిల్ప



చార్మినార్, మేజర్ న్యూస్:హైదరాబాద్ లోని దూద్బౌలిలో పుట్టి పెరిగి, ప్రస్తుతం రాజేంద్రనగర్లోని బుద్వేల్ బృ ఎందావన్ కాలనీలో నివసిస్తున్న కంపె శిల్ప ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఇంజినీరింగ్ విభాగంలో పీహెచ్డీ డిగ్రీ సాధించారు. కంపె నాగేశ్వర్ రావు, కంపె రమా దేవి దంపతుల పెద్ద కుమార్తె కంపె శిల్ప కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఇ) విభాగంలో డాక్టర్ టి. ఆదిలక్ష్మి పర్యవేక్షణలో ౖ ౖ అనే అంశంపై పరిశోధన చేసి పీహెచ్డీ పట్టాను పొందారు. తమ పరిశోధనలో భాగంగా కంపె శిల్ప ఏడు (7)స్కోపస్ పరిశోధనా వ్యాసాలు ప్రచురించారు. ప్రస్తుతం ఆమె హైదరాబాద్ మేడ్చల్ రోడ్డులోని కండ్లకోయ సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్ అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు డాక్టర్ కంపె శిల్పకు శుభాకాంక్షలు తెలిపారు.

# కులాంతర వివాహాలకు ప్రోత్సాహం


## -బోయినపల్లిలో బాండ్‌ల పంపిణీ చేసిన మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే,18): మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి బోయినపల్లి క్యాంపు కార్యాలయంలో కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రోత్సాహ బాండ్‌లు అందజేశారు. ఎస్సి డెవలప్మెంట్ శాఖ ఆధ్వర్యంలో ఒక్కొక్క జంటకు రూ.2.50 లక్షల విలువైన బ్యాంకు బాండ్‌లను పంపిణీ చేశారు. **లబ్ధిదారులు: అఖిల్-హరిప్రియ, బంగారి-అనూష, శరత్ కుమార్-మీనా.ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ...**"కులాంతర వివాహాలు సమాజంలో మార్పుకు నిదర్శనం. ఇటువంటి జంటలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం, వారి భవిష్యత్‌కు తోడ్పడేలా ఉంటుంది. సమానత్వం బలపడేందుకు ఇలాంటి పథకాలు ఉపయోగపడతాయి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీ. తులసి కృష్ణ (అసిస్టెంట్ ఎస్సి డెవలప్మెంట్ ఆఫీసర్-ఎఫ్ఏసీ, మేడ్చల్), ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నూతన వధువరులను


## ఆశీర్వదించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



పెండ్లి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే.

**తాండూరు మేజర్ న్యూస్(మే 18):** తాండూరు పట్టణంలోని వివిధ చోట్ల ఆదివారం నాడు జరిగిన వివాహ వేడుకల్లో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.పలువురు నేతలు, తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు. పట్టణంలోని, జీపీర్, ఎంపీటీ,సల్లగార్డెన్, ఏఆర్,వెంకోబ, వినాయక, తదితర పక్షన్ హల్స్‌లో జరిగిన పెండ్లి వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే ఇటీవలనే వివాహం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నేత వికాస్ జ్యోషి నివాసానికి వెళ్లి నూతన వధువరులను ఆశీర్వాదించారు.అన్నీ పెండ్లి వేడుకల్లో పాల్గొని ఎమ్మెల్యే నూతన జంటలను ఆశీర్వాదించారు.

ఈ కార్యక్రమాలల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు మురళీ కృష్ణ గౌడ్, బాల్ రెడ్డి,సురేందర్ రెడ్డి నర్సిములు,బంటు వేణుగోపాల్, నర్సిరెడ్డి,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పెళ్లి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**యాలాల్ మేజర్ న్యూస్: (మే 18)** అక్కంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు ర్యాలపేట నగేష్ యాదవ్ వివాహము యాలాల్ మండలం అచ్యుతాపూర్ గ్రామానికి చెందిన గాయత్రితో జుంటుపల్లి శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం అంగరంగ వైభవంగా జరిగింది.

ఈ వివాహానికి స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పిఎసిఎస్ సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమృతప్ప,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, చెన్నారం శివకుమార్,కొడంగల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదగిరి పటేల్, కొడంగల్ బీసీ సంఘం అధ్యక్షులు మన్నె బస్వరాజ్ యాదవ్,పూర్ర వెంకటయ్య,యాలాల సంఘం నాయకుడు చెన్నారం లక్ష్మణ చారి,నర్సిరెడ్డి ర్యాలపేట మహిపాల్ వివిధ పార్టీలకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారమే

## కొనసాగుతున్న కొనుగోలు కేంద్రాలు



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

- అసత్య ప్రచారాలు రైతులు నమ్మరాదు
- మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 18)**

ప్రభుత్వ నిబంధనల ప్రకారమే రైతు కొనుగోలు కేంద్రాలు కొనసాగుతున్నాయని అసత్య ప్రచారాలు రైతులు నమ్మరాదని మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని ముజాహిద్ పూర్ ఐకెపి ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొందరు వ్యక్తులు కావాలనే కొనుగోలు కేంద్రాలలో అవకతవకలు జరుగుతున్నాయని రైతులను తప్పుదోవ చేస్తున్నారని అన్నారు. ఇది సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమలింగం, బిమ్ భాస్కర్, రైతులు పాల్గొన్నారు.

# మల్లన్న గుడికి

## విరాళం అందజేత



విరాళం అందిస్తున్న దాత

**చేవెళ్ల, మేజర్ న్యూస్ (మే 18)**

చేవెళ్లలో నూతనంగా నిర్మిస్తున్న మల్లన్న స్వామి ఆలయ నిర్మాణానికి చేవెళ్ల వాస్తవ్యులు అత్తెల్లి శేఖర్ రెడ్డి రూ.లక్ష 11వేలు విరాళం అందజేశారు. ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి విరాళం అందజేసిన అత్తెల్లి శేఖర్ రెడ్డి కుటుంబానికి మల్లన్న స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు మల్లన్నస్వామిని వేడుకున్నారు. అనంతరం విరాళం అందజేసిన దాతను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు టేకులపల్లి శ్రీనివాస్, దండు సత్తి, గుత్తి నర్సింహులు, పల్గుట్ట బాలయ్య, గణేష్, టేకులపల్లి మల్లేష్, కుమార్ తదితరులు ఉన్నారు.

# యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరేశంను పరామర్శించిన ఎమ్మెల్యే

**యాలాల్ మేజర్ న్యూస్:(మే 18)** మండలం అగ్గనూర్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు,వేరేశం తండ్రి మరణించడంతో, ఈ వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.



# హాఫీజ్ పేట్‌లో బొడ్రాయి ప్రతిష్ఠాపన

## ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే గాంధీ





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : హాఫీజ్ పెట్ డివిజన్ లోని ప్రజలకు అరిష్టం కలగకుండా ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, అష్టైశ్వర్యాలు కలిగి ఉండేందుకు నాభిశిల (బొడ్రాయి) ప్రతిష్టాపన ఎంతగానో దోహదపడు తుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.హాఫీజ్పెట్ డివిజన్ పరిధిలోని మదీనా గూడా లో జరిగిన శ్రీ నాభిశీల (బొడ్రాయి) ప్రాతిష్టాపన మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి బాలింగ్ గౌతమ్ గౌడ్ , దాత్రి నాథ్ గౌడ్ లతో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా సోదరభావంతో ప్రతి ఒక్కరూ ఈ ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, బాలింగ్ గౌతమ్ గౌడ్, దాత్రి నాథ్ గౌడ్, యాదగిరి, జనార్దన్,మల్లేష్, మల్లేష్ యాదవ్, కృూఎష్ణ, నరేందర్ బల్లా మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడ సరస్వతీ శిశు మందిరంలోకి అజ్ఞాత వ్యక్తుల చొరబాటు

- పాఠశాల గోడను కూల్చిన అగంతకులు
- దాడిపై...వీహెచ్ పీ ఆందోళన

కాప్రా, మేజర్ న్యూస్: కుషాయిగూడ సరస్వతీ శిశు మందిరంలోకి కొందరు అజ్ఞాత వ్యక్తుల చొరబడి, దాడి చేశారు. ఎవరూ లేని సమయం చూసి లోనికి చొరబడిన అగంతకులు,పాఠశాల ఆవరణలో ఉన్న గోడను కూల్చి వేశారు. ఈ ఘటనపై విశ్వ హిందూ పరిషత్ ఆందోళన వ్యక్తం చేసింది. దాడిని వారు ఖండించారు. దేశము, సంస్కృతి, సభ్యత నేర్పుతున్న సరస్వతీ శిశు మందిరాలపై దాడులు అంటే హిందుత్వంపై దాడిగా పరిగణించాల్సి వస్తుందని విశ్వ హిందూ పరిషత్ నాయకులు పేర్కొన్నారు. పాఠశాల లోపలికి వచ్చిన అజ్ఞాత వ్యక్తులను అరెస్ట్ చేసి, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని వీహెచ్ పీ నాయకులు డిమాండ్ చేశారు.






# ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు కృషి


## ఎమ్మెల్యే వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు కృూఎషి చేస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి శ్రీ బాలాజీ వెస్ట్ కౌంటీ లో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పర్యటించి కాలనీలో నెలకొని ఉన్న సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో నెలకొని ఉన్న భూగర్భ డ్రైనేజీ సమస్యతో పాటు కాలనీలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ రాఘువేంద్ర రావు, నాయకులు సాంబశివ రావు, బొబ్బ శ్రీనివాస్, సతీష్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# దివంగత నేత బండారి రాజిరెడ్డికి ఘన నివాళులు

కాప్రా, మేజర్ న్యూస్: చిర్యాలలోని వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, దివంగత నేత బండారి రాజిరెడ్డి దశదినకర్మ కార్యక్రమానికి పలువురు మంత్రులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు హజరై ఘనంగానివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వివిధ పదవులలో ఉప్పల్ నియోజకవర్గంలో బండారు రాజిరెడ్డి, ప్రజలకు అందజేసి న సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# ఎలిమ్ కెమ్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రీ-లాంచ్



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : పరిశుభ్రత, పర్యావరణ సంరక్షణ రంగాల్లో వినూత్నతకు పెద్దపీట వేసే ఎలిమ్ కెమ్ ప్రైవేట్ లిమిటెడ్, తమ ఉత్పత్తుల ప్రీ-లాంచ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించింది , ఈ కార్యక్రమంలో గృహాలు, ఆఫీసుల పరిశుభ్రతకు సంబంధించి పలు రసాయన ఉత్పత్తులను పరిచయం చేసినట్లు తెలిపింది, దేశీయ, అంతర్జాతీయ డీలర్లు, స్టాక్ సెట్టబడి దారులు, వ్యాపార భాగస్వాములు పాల్గొననున్న ఈ ఈవెంట్‌లో పరిశ్రమ నిపుణులతో ప్యానెల్ చర్చలు, నెట్‌వర్కింగ్ సమావేశాలు ఏర్పాటు కానున్నాయి, ఐ ఎస్ ఓ సర్టిఫైడ్ బ్రాండ్‌గా ఎలిమ్ కెమ్ పర్యావరణ అనుకూలంగా రూపొందించిన ఫ్లోర్ క్లీనర్, టాయిలెట్ క్లీనర్, కిచెన్ క్లీనర్, డిటర్జెంట్ లిక్విడ్, హ్యాండ్ వాష్, కార్ వాష్ షాంపూ వంటి పలు ఉత్పత్తులను వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చింది , పరిశుభ్రత, స్థిరత్వం, నాణ్యత ప్రమాణాల్లో నూతన ప్రమాణాలను నెలకొల్పాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది, మరిన్ని వివరాలకు సంస్థ చైర్మన్ పి.వి.కృష్ణను 99082 65633 నంబర్లో సంప్రదించాలని పేర్కొంది.

# హైదరాబాద్‌లో గోల్డ్‌మెడల్ ఎలక్ట్రికల్స్ కొత్త కార్యాలయ ప్రారంభం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ గూడ్స్ కంపెనీ గోల్డ్‌మెడల్ ఎలక్ట్రికల్స్ హైదరాబాద్‌లో తన కొత్త కార్పొరేట్ కార్యాలయాన్ని ప్రారంభించింది. జాంబాగ్ రోడ్డులోని కొఠారి ల్యాండ్‌మార్క్ భవనంలో ఐదు అంతస్తులకు విస్తరించిన ఈ కార్యాలయాన్ని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యాలయం 70,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు కాగా, ఇందులో ఆధునిక కార్యాలయ స్థలాలు, గిడ్డంగులు, ప్రత్యేకంగా రూపొందించిన ప్రీమియం షోరూమ్ ఉన్నాయి. ఈ షోరూమ్‌లో మాడ్యులర్ స్విచ్‌లు, హోమ్ ఆటోమేషన్ పరికరాలు, విద్యుత్ ఆదా చేసే ఎల్ఈడి లైట్లు, ఫ్యాన్‌లు, మ్యూజిక్ ప్లేయర్లను ప్రదర్శిస్తున్నారు. వినియోగదారులకు అనుభూతిని అందించేందుకు ఆధునికంగా ఈ షోరూమ్‌ను తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా గోల్డ్‌మెడల్ డైరెక్టర్ ప్రవీణ్ జైన్ మాట్లాడుతూ, "దక్షిణ భారతదేశ విద్యుత్ రంగంలో గోల్డ్‌మెడల్ విశ్వసనీయతను చాటుకుంటోంది. హైదరాబాద్‌లో కార్యాలయం ఏర్పాటు చేయడం మా కల. ఇది మాకు గర్వకారణం. కొత్త కార్యాలయం సంస్థ అభివృద్ధికి మద్దతు ఇస్తుంది" అని పేర్కొన్నారు. అంతేకాక, చందన్‌వెల్లిలో 10 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక సిపివిసి తయారీ కేంద్రం ఏర్పాటుకు గోల్డ్‌మెడల్ శ్రీకారం చుట్టింది. ఈ ప్రాజెక్టుకు తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ మద్దతు కల్పిస్తోంది. వృద్ధి, ప్రాంతీయ అభివృద్ధిపై గోల్డ్‌మెడల్ చూపుతున్న నిబద్ధతకు తాజా కార్యాలయం మరో ఉదాహరణగా నిలిచింది.

సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072